నమస్తే తెలంగాణ
నిజామాబాద్, మంగళవారం 27 ఆగస్టు 2024
TUESDAY, AUGUST 27, 2024

భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

- కృష్ణ మందిరాల్లో ప్రత్యేక పూజలు
- గోపాలకావ్వలల్లో ఉత్సాహంగా పాల్గొన్న యువత
- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

ముప్కాల్‌లో శ్రీకృష్ణుని చిత్రపటంతో శోభాయాత్ర..

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 26 : జిల్లావ్యాప్తంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను ప్రజలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. కృష్ణుడి ఆలయాల్లో అర్చనలు, అభిషేకాలు, డోలారోహణం, కోలాటాలు, గోపాలకావ్వలు, సామూహిక విష్ణు సహస్రనామం, భగవద్గీత పారాయణాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రీకృష్ణుడు, గోపికల చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. జిల్లాకేంద్రంలో ఇస్కాన్ – ద్వారకానగర్, కంఠేశ్వర్ శాఖల అధ్వర్యంలో విజయలక్ష్మీగార్డెన్ తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. శివాజీనగర్ గీతామందిరం, ఆర్మూర్‌రోడ్ మురళీకృష్ణ ఆలయం, ఉత్తరతిరుపతి దివ్య క్షేత్రం, దుబ్బ కృష్ణమందిరంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని పూజలు చేశారు. డిచ్‌పలిల్లో హరేకృష్ణ భక్తుల ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు క్విజ్, డ్రాయింగ్, భగవద్గీత శ్లోకాల పోటీలను నిర్వహించారు. పొతంగల్ మండల కల్లూర్‌లో రామగణేశ్, పవనసుత గణేశ్ మండళ్ల ఆధ్వర్యంలో, ధర్పల్లిలో వీడీసీ ఆధ్వర్యంలో, చందూర్ మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గోపాల క్వాల కార్యక్రమాలు నిర్వహించారు. జక్రాన్‌పల్లి మండలంలోని తేజాస్, సిద్ధార్థ, ఆక్స్‌ఫర్డ్, సరస్వతీ పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. సిరికొండ మండలంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు అన్నదాం చేశారు. పెద్దవాల్గోల్‌లో హారేరామ హరేకృష్ణ మఠంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇందల్వాయి మండలం గన్నారంలో కృష్ణుడి ఆలయంలో పూజలు చేశారు. రుద్రూర్ మండల కేంద్రంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో పల్లకీసేవనిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని రాజారాం నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అంగన్‌వాడీ టీచర్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలో మామిడిపల్లి, గొట్టుముక్కల, బోర్గాం(కె), మాక్లూర్, చిన్నాపూర్ తదితర గ్రామాల్లో శ్రీకృష్ణజన్మాష్టమి యాదవులు, గ్రామస్తులు నిర్వహించారు. శ్రీకృష్ణుని విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. చిన్నారులు చిన్నిక్రుష్ణుడు, గొల్లభామల వేషధారణ ఆకట్టుకుంది. ఉట్టికొట్టిన వ్యక్తికి నగదు బహుమతి అందజేసి గ్రామంలో ఊరేగించారు. ఆలయాల వద్ద అన్నదానం చేశారు. నవీపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీకృష్ణుడు, గొల్లభామల వేషధారణలో చిన్నారులు అలరించారు. ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఆ సంఘం నాయకులు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ ఆడెపు లత పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని బోర్గాం తదితర గ్రామాల్లో ఉట్టి కొట్టేందుకు చిన్నారులు పోటీపడ్డారు. భీమ్‌గల్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అన్నదానం చేశారు. శ్రీసరస్వతి విద్యామందిర్ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. భీమ్‌గల్‌లో ఇస్కాన్ సుందర్ రూప్‌దాస్ ప్రభు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పల్లకీ సేవ నిర్వహించారు. 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. వేల్పూర్ మండల కేంద్రంలోని గోపాలస్వామి ఆలయంలో గ్రామకమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ముప్కాల్ మండల కేంద్రంలోని యాదవ సంఘ ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి పూజలు నిర్వహించారు. మహా అన్నదానం చేశారు. శ్రీకృష్ణుని చిత్ర పటాన్ని మహిళలు ఊరేగించారు. యాదవ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

రుద్రూర్ మండల కేంద్రంలో పల్లకీసేవలో పాల్గొన్న గ్రామస్తులు

చందూర్‌లో గోపాలకాల్వలో పాల్గొన్న యువకులు

పొతంగల్ మండలం కల్లూరులో..

నగరంలోని మురళీకృష్ణ ఆలయంలో భక్తుల సందడి

భీమ్‌గల్‌లో ..

జిల్లాకేంద్రంలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో చిన్నారులు

నవీపేటలో అంగన్‌వాడీ కేంద్రంలో ..

వేల్పూర్‌లో..

మాక్లూర్‌లోని శ్రీకృష్ణ ఆలయం వద్ద ..

రెంజల్ మండలం బోర్గాంలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

భీమ్‌గల్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో ..

ఆర్మూర్ అంగన్‌వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు

అఖండ శివనామ సప్తాహానికి మైనార్టీ నాయకుడి విరాళం

విరాళం అందజేస్తున్న డాక్టర్ హకీం

కోటగిరి, ఆగస్టు 26 : మండలకేంద్రంలోని పోచారం కాలనీలో మూడు రోజులుగా కొనసాగుతున్న అఖండ శివనామ సప్తాహం కార్యక్రమానికి మైనార్టీ నాయకుడు సోమవారం విరాళం అందజేశారు. జల్లాపల్లిఫారానికి చెందిన చెందిన మైనార్టీ నాయకుడు డాక్టర్ హకీం రూ.10 వేలు అభయ బసవేశ్వర శివాలయంలో నిర్వాహకులకు అందజేశారు. ఆలయ ధర్మకర్త నగరం రాములు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ఇందల్వాయి, ఆగస్టు 26 : మండలకేంద్రంలోని బీఆర్ఎస్ మైనార్టీ జనరల్ సెక్రటరీ ఖుర్షీద్ భార్య ఇటీవల మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సోమవారం పరామర్శించి, అండగా ఉంటామని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీటీసీ సుధాకర్, నాయకులు పాశం నర్సింలు, ఆరెట్టి రఘు, మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

పూర్తయిన డబుల్ బెడ్‌రూములను అందజేయాలి

ధర్పల్లి, ఆగస్టు 26 : మండలకేంద్రంలోని భీమ్‌గల్ రోడ్డులో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలని, లేకపోతే పేదల కోసం ఆక్రమిస్తామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయకార్యదర్శి రమేశ్ అన్నారు. మండలకేంద్రంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్ద సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ పేదలకు ఇవ్వకపోవడం శోచనీయమని, నిరుపేదలకు వెంటనే ఇండ్లను అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ నాయకులు దామోదర్, రమేశ్, ఆశిష్, విలాస్, సులోచన, సత్యగంగు, నూర్జహన్, జమున, సహనబేగం పాల్గొన్నారు.

అభిషేకాలు.. అన్నదానాలు

సుభాష్‌నగర్, ఆగస్టు 26 : శ్రావణమాస సోమవారం సందర్భంగా జిల్లాకేంద్రంలోని ప్రముఖ శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని శుభ లింగేశ్వరాలయంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పూజలు చేశారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు : ఒకరికి గాయాలు

వినాయక్‌నగర్, ఆగస్టు 26 : నగర శివారులోని మల్లారం అటవీ ప్రాంతంలో సోమవారం సాయంత్రం బైక్‌ను కారు ఢీకొట్టింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మల్లారం అటవీ ప్రాంతంలో బైక్‌ను అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న వ్యక్తి కింద పడడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. స్థానికులు సంబంధిత రూరల్ పోలీసులకు సమాచారం అందించారు.

హంగర్గాలో ట్రాక్టర్, ద్విచక్రవాహనం..

పొతంగల్, ఆగస్టు 26 : మండలకేంద్రంలోని హంగర్గాలో ట్రాక్టర్, ద్విచక్రవాహనం ఢీకొని ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. సోమవారం హంగర్గా నుంచి ద్విచక్రవాహనంపై వస్తున్న వ్యక్తి గ్రామ పాఠశాల మలుపు వద్ద ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్సనిమిత్తం బోధన్ దవాఖానకు తరలించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram finance Ltd Nizamabad Branch-I, Dist. Nizamabad**, agreed to accord Loan to **Barla Shiva Kumar S/o. Barla Maruthi, Aged 37 Yrs, Occ: Business, R/o. H.No.6-22-260/3B, Goutham Nagar, Nizamabad** (Borrower/ Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within (7) days of this notice. The objection raised afterwards shall be deemed to be "waived" and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the Schedule property. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The RCC Roofed House bearing No.6-22-260/3B constructed on Part of Open Plot No.124 towards Western side, 4th phase of the Govt. Employees Co-Operative Society Ltd, Nizamabad, as Per L.P.No. 338/85, approved by the Director of Town and Country Planning, A.P. Hyderabad being part of Sy No.124 of Kanteshwar Shivar in Ward No.6, Block No.23 Situated at Near to Housing Board Quarters, Shastri Nagar, Nizamabad Admeasuring 30'x46'= 153.33 Sq.Yds of 128.20 Sq.Mtrs (Out of total area 306.66 Sq.Yds), Out of which RCC Roofed Plinth Area G.F. 721.61 Sq. Fts, F.F. 788.79 Sq. Fts,within the limits of Municipal Corporation, Nizamabad, under the Jurisdiction of Regn.Sub Dist Nizamabad and Regn. Dist. Nizamabad.

Bounded by: North: 33'-0" wide Road, **South:** Plot No.125, **East :** Part of Plot No. 124 of Vendor Sold to K. Santosh Kumar **West:** Plot No.123.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:98480 94409

బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివమందిరం శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి ఆలయంలో పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నపూజ నిర్వహించి అన్నదానం చేశారు. పలు గ్రామాల నుంచి భక్తులు బృందాలుగా పాదయాత్రగా శివాలయానికి చేరుకున్నారు. ఆలయం ప్రాంగణంలో భజనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తమ సేవలు అందించారు. అర్చకుడు గణేశ్‌శర్మ, మహేశ్ పాఠక్, మారుతీ మందిరం అర్చకులు ప్రవీణ్‌శర్మతోపాటు ఆలయ జూనియర్ అసిస్టెంట్ రాములు, స్థానికులు పర్యవేక్షించారు. – శక్కర్‌నగర్, ఆగస్టు 26

గుర్రాల సరోజనమ్మకు సన్మానం

సరోజనమ్మను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

బోధన్, ఆగస్టు 26: ప్రముఖ సంఘ సేవకురాలు, రాష్ట్ర ఉత్తమ మహిళా అవార్డు గ్రహీత, తన ఆస్తిని సమాజ సేవ కోసం దానంచేసిన బోధన్ పట్టణానికి చెందిన గుర్రాల సరోజనమ్మను సాలూరా మండల కేంద్రంలో సోమవారం ఘనంగా సన్మానించారు. సాలూరలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం గ్రంథాలయం కమిటీ సభ్యులు ఆమెను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. తన సమాజ సేవలో భాగంగా ఆమె సాలూరలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం గ్రంథాలయంలో రూ.48 వేలతో మరుగుదొడ్లు నిర్మించారు. ఇందుకు కృతజ్ఞతగా సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఇల్తెపు శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేసిన సరోజనమ్మ శేషజీవితాన్ని సమాజసేవలో గడపడం గొప్ప విషయమని అన్నారు. భువనేశ్వర్ జీఎస్‌టీ ఇంటలిజెన్స్ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న సాలూర గ్రామానికి చెందిన ఐఆర్ఎస్ అధికారి ఇల్తెపు శేషు మాట్లాడుతూ సమాజానికి సరోజనమ్మ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లైబ్రరీ కమిటీ అధ్యక్షుడు స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి లింబూర్ లక్ష్మణ్ (తేజ), ప్రతినిధులు అల్లె రమేశ్, బొర్ర గంగారాం, రాజాగౌడ్, సాలెన్ సంజీవ్, శివకాంత్ పటేల్, ఇల్తెపు రమేశ్, కేజీ గంగారాం, అశోక్ బాబా, నజీర్, హుస్సేన్, బోధన్ మాజీ కౌన్సిలర్ దాము, ఆర్టీసీ మాజీ కార్మిక

ద్విచక్రవాహనదారులుహెల్మెట్ ధరించాలి

రుద్రూర్/ముప్కాల్, ఆగస్టు 26 : ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్సై సాయన్న సూచించారు. రుద్రూర్ మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో హెల్మెట్ ప్రాధాన్యతపై సోమవారం అవగాహన కల్పించారు. ముప్కాల్‌లో యువతకు ఎస్సై రజనీకాంత్ అవగాహన కల్పించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏఎస్సై సురేశ్ అవగాహన కల్పించారు.

అవగాహన కల్పిస్తున్న ముప్కాల్ ఎస్సై రజినీకాంత్

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన ప్రొఫెసర్ కోదండరామ్‌ను సోమవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో డాక్టర్ మధుశేఖర్ పుష్పగుచ్ఛం అందజేశారు. – ఆర్మూర్‌టౌన్, ఆగస్టు26

అంబేద్కర్ నేషనల్ అవార్డును 2024 సంవత్సరానికి గానురాష్ట్ర గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బోధన్ పట్టణానికి చెందిన గంధం రాజేశ్ సోమవారం హైదరాబాద్‌లో అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమి సెలక్షన్ కమిటీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ అవార్డును అందజేశారు. –నవీపేట, ఆగస్టు 26

చెన్నైలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి సూర హర్షవర్ధన్ బంగారు పతకాన్ని సాధించాడు. ధర్మారం(ఏ) గ్రామానికి చెందిన విద్యార్థి కుటుంబం హైదరాబాద్‌లో నివాసం ఉంటోంది. విద్యార్థి రేడ్యాంట్ హైస్కూల్‌లో చదువుతున్నాడు. – నవీపేట, ఆగస్టు 26

క్రీడలతో ఆరోగ్యానికి ఎంతో మేలు

కోటగిరి, ఆగస్టు 26 : క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తాయని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోచారం భాస్కర్‌రెడ్డి అభిమానులు నిర్వహించిన పీబీఆర్ వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ను కాసుల బాల్‌రాజ్, పోచారం సురేందర్‌రెడ్డి, నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. నిర్వాహకులు ముఖ్యఅతిథులను సన్మానించారు. గెలుపొందిన టీముకు పోచారం సురేందర్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

అటవీ ప్రాంతంలో చిరుత సంచారం

చందూర్, ఆగస్టు 26 : మండలంలోని ఘన్‌పూర్, వర్ని మండలం హుమ్నాపూర్ అటవీప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నదని, కాపరులు అటువైపు వెళ్లవదని అటవీ శాఖ అధికారులు సోమవారం సూచించారు. మూడు రోజుల క్రితం మేకల కాపరులు అటువైపు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో మందలోని రెండు మేకలు తప్పిపోయాయి. దీంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు అటవీ ప్రాంతాన్ని పరిశీలించగా.. మేక కళేబరం తోపాటు చిరుత పాదముద్రలను గుర్తించారు. అటువైపు వెళ్లవద్దని రేంజ్ ఆఫీసర్ సంజయ్‌గౌడ్, బీట్ ఆఫీసర్ శివకుమార్, సెక్షన్ ఆఫీసర్ రాజు తెలిపారు.

యూనివర్సిటీలకు వీసీలను నియమించాలి

డిచ్‌పల్లి, ఆగస్టు 26 : యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించాలని పీడీఎస్‌యూ టీయూ నాయకుడు రవీందర్ కోరారు. మండలకేంద్రంలోని టీయూ ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. రెగ్యులర్ వీసీ నియామకాలు చేపట్టకపోవడంతో యూనివర్సిటీలో అభివృద్ధి పనులు జరగడం లేదని, నిత్యం సమస్యలతో యూనివర్సిటీలు కొట్టుమిట్టాడుతున్నాయని న్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలని, నూతనంగా గర్ల్స్ హాస్టళ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. నాయకులు వంశీ, యాదగిరి, మణికంఠ, సాయి, ప్రకాశ్ పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ధర్పల్లి, ఆగస్టు 26 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఎంపీడీవో కార్యాలయంలో నేడు (మంగళవారం) రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చెక్కులు అందజేస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం తర్వాత చెక్కులు పంపిణీ చేస్తారని లబ్ధిదారులు హాజరుకావాలని సూచించారు.

బాధితులకు సెల్‌ఫోన్ల అప్పగింత

వినాయక్‌నగర్/ సిరికొండ/రెంజల్, ఆగస్టు 26 : ఇటీవల సెల్‌ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు పోలీసులు సెల్‌ఫోన్లను సోమవారం అందజేశారు. నగరంలోని ఐదవటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 9 మంది తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకొని, పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేశారు. బాధితులకు సీఐ సతీశ్, ఎస్సై వెంకట్‌రావు సెల్‌ఫోన్లను అందజేశారు. సిరికొండ మండలంలోని ముషీర్‌నగర్ గ్రామానికి చెందిన బాల్‌సింగ్ తన ఫోన్‌ను ఇటీవల పోగొట్టుకున్నాడు. బాధితుడికి ఎస్సై రామ్ సోమవారం సెల్‌ఫోన్ అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది రాకేశ్, దేవేందర్ పాల్గొన్నారు. గతంలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి అప్పగించినట్లు రెంజల్ ఎస్సై సాయన్న తెలిపారు. మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు చెందిన శ్రీనివాస్ రెంజల్ పరిధిలో ఫోన్ పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి పోలీసులు బాధితుడికి అందజేశారు.

విద్యార్థులకు అవగాహన

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు26: స్థానిక హౌసింగ్ బోర్డులో ఉన్న యూపీహెచ్‌సీని సోమవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్ తనిఖీ చేశారు. హౌసింగ్ బోర్డులోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు విద్యతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు.

ఆలయానికి 25వేల విరాళం

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు26: పిప్రిలో లింగమయ్య దేవాలయానికి రూ.25 వేల విరాళాన్ని రాంనోముల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సోమవారం ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. ట్రస్ట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నోముల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నోముల రాంచంద్రరెడ్డి 80వ జన్మదినం సందర్భంగా విరాళం అందజేసినట్లు తెలిపారు.

వల చుట్టుకుని జాలరి మృతి

నందిపేట్, ఆగస్టు 26: వల చుటుకొని ఓ జాలరి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. డొంకేశ్వర్ మండలంలోని మారంపల్లికి చెందిన సిరిగిరి సాయన్న (45) చేపలు పట్టుకుంటూ జీవనం కొనసాగించేవాడు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు మారంపల్లి శివారులోని ఎస్సారెస్పీ బ్యాక్‌వాటర్‌లో చేపలు పట్టేందుకు వెళ్లాడు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో చేపలు పట్టే వల అతని కాళ్లకు చుట్టుకుని నీటిలో మునిటి మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

వాగు నీటిలో మునిగి మరొకరు..

రెంజల్, ఆగస్టు 26: పేపర్‌మిల్ గ్రామానికి చెందిన మత్స్యకారుడు బోయి రాజు(41) చేపల వేటకు నీటిలో మునిగి మృతిచెందినట్లు ఎస్సై సాయన్న సోమవారం తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. ఈనెల 24న నీలా శివారులోని పసుపు వాగులో చేపల వేటకు వెళ్లాడు. తిరికి ఇంటిరాలేదు. జాడ తెలియక పోవడంతో ఆయన తండ్రి సురేశ్ ఆదివారం పోలీసుకు ఫిర్యాదు చేయగా అదృశ్యం కేసు నమోదు చేశారు. రాజు మృతదేహం కందకుర్తి శివారులోని హరిద్రా, మంజీరా నదులు కలిసే చోట సోమవారం నీటిలో కొట్టుకువచ్చింది. పంచానామా నిర్వహించి, శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని బోధన్ జిల్లా దవాఖానకు తరలించారు. రాజు మృతిపై కుటుంబీకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్తంగా..

- **పీవోడబ్ల్యూ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ -** డిచ్‌పల్లి, ఆగస్టు 26 : పీవోడబ్ల్యూ 7వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను మండలంలోని ఘన్‌పూర్‌లో జిల్లా ప్రధానకార్యదర్శి సుప్రియ సోమమారం ఆవిష్కరించారు. ఈనెల 31 నుంచి సెప్టెంబర్ 2 వరకు హైదరాబాద్‌లో మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 31న ఎస్‌వీటీ నుంచి ఇందిరాపార్కు వరకు ర్యాలీ, అనంతరం ఇందిరా పార్కులో బహిరంగ సభను ఉంటుందని తెలిపారు. సెప్టెంబర్ 1, 2వ తేదీల్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రతినిధుల మహాసభలుంటాయని, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రజిత, శైలజ, సుమలత, దేవిక, నర్సుబాయి, భూదేవి, సుజాత, స్వాతి, ఇషిక పాల్గొన్నారు.
- **ప్రభుత్వం ఆదుకోవాలి-** మోర్తాడ్, ఆగస్టు26: తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మోర్తాడ్ మండల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మోర్తాడ్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సమావేశాన్ని నిర్వహించారు. అమరవీరులు, ఉద్యమకారుల కుటుంబాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో బాబూరావు, గంగాధర్, దశరథ్, రాజారాం పాల్గొన్నారు.
- **ఇసుక ట్రాక్టర్ పట్టివేత -** పొతంగల్, ఆగస్టు 26 : రాత్రివేళల్లో ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను కొడిచర్ల –కల్లూరు వెళ్లే దారిలో పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆదివారం రాత్రి పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు.
- **ఎస్సైకి సన్మానం -** వేల్పూర్, ఆగస్టు 26: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నాగనాథ్‌ను వేల్పూర్‌లోని దుర్గా ఆటో యూనియన్ సభ్యులు సోమవారం సన్మానించారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, బద్రి, నజ్జు, ప్రసాద్ పాల్గొన్నారు.
- **తప్పిన ప్రమాదం -** వేల్పూర్, ఆగస్టు 26: అమీనాపూర్‌లో సోమవారం ఉదయం సుమారు 7 గంటలకు పాఠశాల ప్రహరీ కూలింది. శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని సోమవారం ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో పెను ప్రమాదం తప్పిందని తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. పాఠశాల పని దినం ఉంటే విద్యార్థులకు ప్రమాదం వాటిల్లేదని వాపోయారు.
- **అన్నదానం-** వేల్పూర్, ఆగస్టు 26: మోతె రాజరాజేశ్వర స్వామి గుట్ట వద్ద సోమవారం శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా గురడిరెడ్డి గాంధీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

DOCUMENTS MISSING

నేను RANGARIGARI RAJU S/o. RANGARIGARI SAILU R/o.H.No.4-124/1, హన్మాజీపేట్ గ్రా॥, బాన్సువాడ మం॥, కామారెడ్డి జి॥ నా యొక్క అన్ని డాక్యుమెంట్స్ గల బ్యాగ్ ఒరిజినల్ SSC మెమో: 0874259 ఇంటర్మీడియట్ ఒరిజినల్ మెమో 0816222003 డిగ్రీ మెమో & ప్రొవిజినల్ నెం.296-09-01504, (issued by O.U) పాస్‌పోర్ట్ నెం.P3054072, డ్రైవింగ్ లైసెన్స్ No.TS21620150005105 (issued by RTA Kamareddy) గలవి. బైక్ పై దేవునిపల్లి నుండి కామారెడ్డి వైపు వెళ్ళుచుండగా ఎక్కడో పడిపోయినది. దొరికినవారు 9494140514 నెంబర్‌కు సంప్రదించగలరు.

PASSPORT LOST

I, **ALLEPU BHUMESH** S/o. **ALLEPU RAMULU** R/o. H.No.2-108/8/L, Vill:Degaon, Mdl: Aloor, Dist.Nizamabad. నాయొక్క పాస్‌పోర్ట్ నెం.**Y5321357** గలది Degaon నుండి Armoor కు బైక్ పై వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైన దొరికినచో సం॥ సెల్: 93465 54251.
NTZ-340274

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.